ఆకాశవాణి హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.06.2025 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ నిర్మాణానికి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన అమూల్యమైన కృషిని ప్రజలు ఎల్లప్పుడు స్మరించుకుంటారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. పార్లమెంటు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభ అంచనాల కమిటీల రెండు రోజుల జాతీయ సదస్సు ఈరోజు ముంబైలో జరుగుతోంది.

3. ఆపరేషన్ సింధు కింద , ఇప్పటి వరకు 1,800 మందికి పైగా భారతీయులను ఇరాన్, ఇజ్రాయెల్ నుండి స్వదేశానికి తరలించారు.

4. ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడి చేయడం వల్ల, ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేయడం వల్ల చమురు ధరలు విపరీతంగా పెరిగాయి.

**PM / NADDA-SYAMA PRASAD TRIBUTES**

ఈరోజు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. డాక్టర్ ముఖర్జీ దేశ సమగ్రతను చెక్కుచెదరకుండా ఉంచడానికి గొప్ప కృషి చేశారని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. దేశ నిర్మాణానికి ఆయన చేసిన అమూల్యమైన కృషిని ప్రజలు ఎల్లప్పుడూ స్మరించుకుంటారని ప్రధానమంత్రి అన్నారు. కాగా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఈరోజు న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో డాక్టర్

శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. అనంతరం జెపి నడ్డా మీడియాతో మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతిని జరుపుకునేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడాన్ని వ్యతిరేకించిన సామాజిక సంస్కర్త శ్యామా ప్రసాద్ అని నడ్డా పేర్కొన్నారు. డాక్టర్ ముఖర్జీ 1953లో ఇదే రోజున శ్రీనగర్ జైలులో మరణించారని కూడా జెపి నడ్డా ఈ సందర్భంగా చెప్పారు.

**NSD**
**BIRLA- NATIONAL CONFERENCE**

పార్లమెంటు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభ అంచనాల కమిటీల రెండు రోజుల జాతీయ సమావేశం ఈరోజు ముంబైలో జరుగుతోంది. పరిపాలనలో సామర్థ్యం, ఆర్థిక వ్యవస్థను సుస్థిరపరచడం బడ్జెట్ అంచనాలను సమర్థవంతంగా పర్యవేక్షించడం , సమీక్షించడంలో అంచనాల కమిటీ పాత్రపై చర్చలు జరుగుతు న్నాయి. అంచనాల కమిటీ పనితీరు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

**NSD**

**AMIT SHAH CHHATTISGARH'S**

ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో నిన్న నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి కేంద్ర హోంమంత్రి అమిత్ షా శంకుస్థాపన చేశారు. ఇది రాష్ట్రంలో నేర న్యాయ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు. కాగా, ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ , వర్షాకాలంలో కూడా నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశం నుండి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన పునరుద్ఘాటించారు.

**NSD**

**OPERATION SINDHU**

ఆపరేషన్ సింధు కింద , ఇప్పటి వరకు 1,800 మందికి పైగా భారతీయులను ఇరాన్ , ఇజ్రాయెల్ నుండి స్వదేశానికి తీసుకొచ్చారు. ఇరాన్‌లోని మషద్ నుండి ప్రత్యేక విమానంలో నిన్న రాత్రి న్యూఢిల్లీ చేరుకున్న 285 మంది భారత పౌరుల బృందాన్ని విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా స్వాగతించారు. ఆపరేషన్ సింధు కింద ఇప్పటి వరకు వెయ్యి 713 మంది భారతీయులను ఇరాన్ నుండి తరలించినట్లు , రాబోయే రెండు రోజుల పాటు ఇరాన్ నుండి మరో 2 నుండి 3 విమానాలు నడవనున్నాయని ఆయన తెలియజేశారు. ఇరాన్, ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయు లందరితో మంత్రిత్వ శాఖ నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని మార్గెరిటా తెలిపారు.

**S/B--PABITRA MEGHERITA**

**NSD**

## OIL MARKET PRICE SURGE

ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడి చేయడం వల్ల, హార్ముజ్ జలసంధిని మూసివేయాలని ఇరాన్ నిర్ణయం తీసుకోవడం వల్ల చమురు ధరలు ఈ ఉదయం గత ఐదు నెలల్లో మొదటిసారిగా గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర 2 శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 79 డాలర్లకు చేరుకోగా, WTI క్రూడ్ ధర 2 శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 75 డాలర్లకు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ ధరలు 5 శాతం వరకు పెరిగాయి. ప్రారంభ పురోగతిని దాదాపు వెంటనే తగ్గించాయి. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య ముడి చమురు ధరలు వరుసగా మూడవ వారం లాభాలను కనబరిచాయి. ప్రపంచంలో అత్యంత కీలకమైన చమురు, గ్యాస్ నౌకా రవాణ మార్గమైన హార్ముజ్ జలసంధిని మూసివేయడం వల్ల ప్రపంచ ఆర్థిక గందరగోళం ఏర్పడి, విపత్కరమైన చమురు ధరల పెరుగుదల కనబడుతుంది.

**NSD**

**UN SECRETARY GENERAL**

న్యూయార్క్ లోని UN ప్రధాన కార్యాలయంలో జరిగిన భద్రతా మండలి అత్యవసర ప్రత్యేక సమావేశంలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ శాంతి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . ఇస్లామిక్ రిపబ్లిక్ అణు సౌకర్యాలపై అమెరికా సైనిక దాడుల తర్వాత ఇరాన్‌లో సంక్షోభాన్ని తగ్గించడానికి తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రతీకారం, లోతైన సంఘర్షణ ప్రమాదాలను నివారించడానికి తక్షణ ప్రయత్నాలకు పిలుపునిస్తూ, మనం శాంతిని వదులుకోలేమని గుటెర్రెస్ అన్నారు.

**S/B-ANTONIO GUTRESS**

**NSD**

## HARDEEP PURI:

గత రెండు వారాలుగా పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. గత కొన్నేళ్లుగా మన చమురు సరఫరాలను వేర్వేరు మార్గాల ద్వారా సాగిస్తున్నామని, మన సరఫరాలలో ఎక్కువ భాగం ఇప్పుడు హర్మూజ్ జలసంధి ద్వారా రావడం లేదని హర్దీప్ సింగ్ పూరి నిన్న సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

## NSD

**IMD-WEATHER**

దేశంలో తూర్పు రాజస్థాన్ , పశ్చిమ మధ్యప్రదేశ్ , హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్, గుజరాత్, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, అస్సాం, బీహార్‌లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ( IMD) సూచించింది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, కేరళ, మాహేలలో కూడా భారీ వర్షాలు

కురుస్తాయని తెలియజేసింది. వాయువ్య భారతదేశంలో ఈనెల 26 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్ , జమ్మూ కాశ్మీర్‌లోని చాలా ప్రాంతాల లో, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల లో, లడఖ్ లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయి.

**NSD**

## CRICKET- INDIA-ENGLAND:

ఇంగ్లాండ్ తో లీడ్స్ లో జరుగుతున్న అండర్సన్ – టెండూల్కర్ ట్రోఫీ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో ఈ మధ్యాహ్నం ఆట నాలుగో రోజున భారత్ 96 పరుగుల ఆధిక్యంతో తన రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ పునఃప్రారంభిస్తుంది. నిన్న ఆట మూడవరోజు వర్షం కారణంగా ఆగిపోయే సమయానికి భారత జట్టు రెండు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. కే ఎల్ రాహుల్ 47 పరుగులతోనూ, శుభ్ మన్ గిల్ 6 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు.

## NSD

**KANISHKA BOMBING – JAISHANKAR**

కనిష్క బాంబు దాడి జరిగి నేటికి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా , విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు . దీనిని అత్యంత దారుణమైన ఉగ్రవాద చర్యల్లో ఒకటిగా అభివర్ణించారు. 1985లో ఈ రోజున , కెనడాలోని మాంట్రియల్ నుండి న్యూఢిల్లీకి వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం 182, కెనడాకు చెందిన ఖలిస్తానీ ఉగ్రవాదులు చేసిన ఉగ్రవాద కుట్ర ఫలితంగా ఐర్లాండ్ తీరంలో అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా గాల్లోనే పేలిపోయింది. ఈ దాడిలో , కెనడియన్, ఇతర విదేశీయులు, అలాగే పిల్లల తో సహా అనేక మంది భారతీయులు మొత్తం 329 మంది ప్రయాణికులు మరణించారు.

**NSD**

**PIB FACT CHECK-US STRIKE**:

ఇరాన్ పై ఆపరేషన్ మిడ్ నైట్ హామర్ పేరిట అమెరికా అర్ధరాత్రి జరిపిన విమాన దాడులకు భారత్ గగనతలాన్ని ఉపయోగించారని సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలను ప్రభుత్వం ఖండించింది. పత్రికా సమాచార కార్యాలయం పిఐబి లోని ఫ్యాక్ట్ చెక్ విభాగం ఈ వార్త పూర్తిగా అసత్యమని అంటూ భారత గగనతలాన్ని అమెరికా ఏ విధంగాను ఉపయోగించలేదని స్పష్టం చేసింది.

**NSD**

**PM/NADDA-SYAMA PRASAD**

Prime Minister Narendra Modi today paid tributes to Dr. Syama Prasad Mookerjee on his martyrdom. In a social media post Mr. Modi said that Dr. Mookerjee displayed incomparable courage and effort to keep the country's integrity intact. The Prime Minister added that his invaluable contribution to nation building will always be remembered with reverence.

BJP National President JP Nadda paid floral tributes to Dr. Syama Prasad Mookerjee on his death anniversary today at the party headquarters in New Delhi. Addressing the media, Mr. Nadda said that BJP workers across the country are organizing programs to observe the 72nd death anniversary of Dr. Syama Prasad Mookerjee. Lauding the contributions of Dr. Mookerjee, the BJP National President stated that he was a freedom fighter and social reformer who opposed the special status given to Jammu and Kashmir. Mr. Nadda further said that Dr. Mookerjee died under mysterious circumstances in a Srinagar jail on this day in 1953.

**BIRLA- NATIONAL CONFERENCE**

A two-day national conference of Estimates Committees of Parliament and state/UT legislative bodies will begin in Mumbai today. The deliberations will be held on the role of the Estimates Committee in effective monitoring and review of Budget Estimates for ensuring efficiency and economy in administration. The conference is being organized to mark the 75th anniversary of the functioning of the Estimates Committee. Lok Sabha Speaker Om Birla and Rajya Sabha Deputy Chairman Harivansh will attend the conference.

**OPERATION SINDHU**

Under Operation Sindhu, more than 1,800 Indian nationals have been evacuated from Iran and Israel so far. Minister of State for External Affairs Pabitra Margherita welcomed the group of 285 Indian nationals who arrived in New Delhi last night on a special flight from Mashhad of Iran. He said that one thousand 713 Indian nationals have been evacuated from Iran under Operation Sindhu so far. He informed, that 2 to 3 more flights have been scheduled from Iran for the next two days. Mr. Margherita added that the Ministry is in constant contact with all Indian nationals residing in Iran and Israel.

**[S/B--PABITRA MEGHERITA -18 SECS]**

**UN SECRETARY GENERAL**

United Nations Secretary General Antonio Guterres made an impassioned plea for peace during an emergency special session of the Security Council at UN Headquarters in New York, urging immediate action to de-escalate the crisis in Iran following the US military strikes on the Islamic Republic's nuclear facilities. Calling for urgent efforts to prevent dangers of retaliation and deeper conflict in the region, Guterres said, we cannot - and must not - give up on peace.

**[S/B-ANTONIO GUTRESS- PEACE -24 SECS]**

Addressing the session under the agenda item threats to international peace and security, he warned that the US's attack on Iran was a "perilous turn" to the deteriorating situation in the region. He condemned the military escalation, emphasising the dire consequences of a potential cycle of retaliation, and stressed the need to protect civilians and ensure safe maritime navigation.

**DAY IRAN-ISRAEL CONFLICT**

The conflict continues between Iran and Israel, as both countries exchange missile strikes. Iranian Supreme Leader Ayatollah Ali Khamenei has vowed that punishment against Israel will continue, making his first statement after the U.S. joined Israeli attacks on Iran. In a social media post, he said Israel has made a big mistake. Meanwhile, Iranian authorities stated that the military is determining the timing, nature, and scale of its response to

U.S. strikes on nuclear facilities. Earlier, Iran’s Parliament unanimously approved a proposal to close the Strait of Hormuz, one of the world's most critical oil and gas shipping routes, in direct retaliation for U.S. airstrikes on Iranian nuclear facilities at Fordow, Natanz, and Isfahan. The parliamentary decision marks a potentially disastrous escalation. However, the final move awaits approval from Iran's Supreme National Security Council, which has not yet issued an execution order. Oil prices have already begun to spike on international markets, with shipping companies placing their fleets on high alert. Analysts predict prices could surge well above 100 U.S. dollars per barrel if the blockade proceeds. The Strait of Hormuz handles approximately 20 percent of global oil exports and a significant share of the world’s liquefied natural gas shipments, making it one of the most strategically vital maritime chokepoints globally.

**EnC/CB/1053 HRS**

**OIL MARKET PRICE SURGE**

Oil prices jumped to a five-month high this morning after the US struck Iran's nuclear facilities and Iran's decision to close the Strait of Hormuz. The price of the benchmark Brent Crude rose more than 2 percent, climbing to over 79 dollar a barrel, while the WTI Crude was trading near 75 dollar a barrel up by over 2 percent. Brent crude prices surged as much as 5 per cent. However, prices could not sustain at those levels and pared the early advance almost immediately. Crude oil prices extended gains for a third straight week amid rising geopolitical tensions. Closure of the Strait of Hormuz, the world's most critical oil and gas shipping route, represents a potentially catastrophic escalation that could trigger global economic chaos. Global oil prices have jumped to their highest level since January.

**HARDEEP SINGH PURI**

Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri said that the government has been closely monitoring the evolving geopolitical situation in West Asia since the past two weeks. In a social media post yesterday, Mr Puri said that India has diversified its supplies in the past few years and a large volume of supplies do not come through the Strait of Hormuz now.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over East Rajasthan and West Madhya Pradesh, Himachal Pradesh, Uttarakhand, Gujarat, Madhya Maharashtra, Nagaland, Manipur, Assam and Bihar today. It also predicted heavy rainfall at isolated places over Haryana, Chandigarh, Delhi, Punjab and Uttar Pradesh, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Kerala and Mahe. The weather agency said, Northwest India can experience light and moderate rainfall accompanied with thunderstorms and gusty winds likely over till 26th June. Southwest monsoon has further advanced over most parts of Himachal Pradesh, Jammu and Kashmir, some parts of Punjab and entire Ladakh.

**KANISHKA BOMBING - JAISHANKAR**

On the 40th anniversary of the Kanishka bombing today, External Affairs Minister Dr S Jaishankar today paid homage to those who lost their lives in the attack, terming it one of the worst acts of terrorism. On this day in 1985, Air India Flight 182, en route from Montreal, Canada, to London, and then to New Delhi, exploded mid-air over the Atlantic Ocean, off the coast of Ireland, as a result of a cowardly act of terror carried out by Canada-based Khalistani terrorists. In this attack, 329 innocent passengers were killed, including Canadian and other foreign nationals, as well as many Indian nationals, including children. Dr. Jaishankar described this attack as a stark reminder of why the world must show zero tolerance toward terrorism and violent extremism.

**MK MP-II 23.06.2025**

**CRICKET- INDIA-ENGLAND**

In Cricket Anderson-Tendulkar Trophy, India will resume their second innings with 96-run lead on Day 4 at Headingley, Leeds this afternoon. At the end of day three's play, which was cut short due to rain, India ended with at 90 for 2, with KL Rahul batting on 47 and skipper Shubman Gill batting on 6. Earlier, India kickstarted the final session having secured a six-run lead over England, who were bundled out for 465 runs in their first innings in reply to Team India's first innings total of 471 runs. Subhman Gill hit 147 runs while Rishabh Pant scored 134 to India's big score. Brydon Carse and Ben Stokes took one wicket each. For hosts Ollie Pope's 106

runs and Harry Brook's 99 helped them to be closer to the target.

**<><><>SANYUKTA/NET/CB/0634HRS**

**PIB FACT CHECK-US STRIKE**

The Government has debunked the claims made by several social media accounts that Indian Airspace was used by the United States to launch aircraft against Iran during Operation Midnight Hammer. The Fact Check Unit of Press Information Bureau termed the claim as fake, stressing that Indian Airspace was not used by the United States. It said that Chairman of Joint Chiefs of Staff of US, General Dan Caine explained the routes used by US aircraft during a recent press briefing.

**<><>PALLAVI/SUPARNA/0414HRS**